




# గ్యాస్ లిండర్ల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

■ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల కలెక్టర్లు ■ జిల్లాలో సరిడా గ్యాస్ నిల్వలు ■ తప్పుడు ప్రచారాలు నమ్మద్దు

■ పలు చోట్ల ముమ్మర తనిఖీలు ■ గ్యాస్ డీలర్లతో కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం

ప్రభాత సమాచారం
https: epaper.
prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ శనివారం ।14 మార్చి 2026। ■ 11 పేజీలు



## పాపం.. పసిపిల్లలు
# అనాధలయ్యారు

■ నాలుగు నెలల క్రితం తండ్రి.. ■ ప్రసవ సమయంలో తల్లి మృతి

■ పాలు లేక తల్లడిల్లు తున్న 11రోజుల పసికందు ■ బిత్తర చూపులు చూస్తున్న చిన్నారి

■ పసికందు పాలకోసం రూ.5వేలు అందించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

■ అనాధ పిల్లలను ఆదుకోనేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశం

విధి వక్రీకరించిశీది.. ఇద్దరు పసి గుడ్డులను అనాధను చేసింది.. తల్లి ఒడి వెచ్చదనం అనుభవించక ముందే తల్లి కన్ను మూసింది.. నాలుగు నెలల క్రితమే భర్తను కోల్పోయిన అభాగ్యురాలు తన కడుపులో పెరుగుతున్న శిశువు తండ్రిని చూడలేక పోతున్నాడనే బాధ తోనే ఆస్పత్రికి ప్రసవానికి వెళ్ళింది.. పురుడు పోసుకొన్న తరువాత తల్లి బిడ్డలు క్షేమంగా ఇంటికి వస్తారని భావించించిన బంధువులను తీవ్ర విషాదం మిగిలింది.. ప్రసూతి సమయంలోనే మాయదారి రోగం బాలింతను కబలించించింది.. పండంటి మగ బిడ్డను కన్న ఆమె కన్ను మూసింది.. తల్లి, తండ్రి ఇద్దరు కానరాని లోకాలకు వెళ్లిపోవడం తో 11రోజుల పసికందుతో పాటు మూడేళ్ల చిన్నారి అనాధలయ్యారు.



## తొలి మెట్టుకు..
# పరీక్ష

### నేటి నుంచి పది పరీక్షలు

### ఉదయం 9.30గంటల నుంచి మధ్నాహం 12.30గంటల వరకు నిర్వహణ

■ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏర్పాట్లు పూర్తి ■ ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినా అనుమి

■ సెంటర్లలోకి ఇతరులు ఎవరైనా వస్తే క్రిమినల్ కేసులు ■ పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్

■ జిరాక్స్ సెంటర్లు బంద్ ■ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి జిల్లా కలెక్టర్లు

జిల్లాలో శనివారం నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి వార్షిక పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతాయి. ఐదు నిమిషాల వరకు ఆలస్యంగా చేరుకునే విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించనున్నారు. కానీ పరీక్ష సమయానికి అరగంట ముందుగానే విద్యార్థులు కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలను సులభంగా తెలుసుకునేందుకు హాల్‌టికెట్‌పై క్యూఆర్ కోడ్ ముద్రించారు. ఆన్‌లైన్‌లో కూడా హాల్ టిటెట్ డౌన్‌లోడ్ చేసుకునే వెసులుబాటు కల్పించారు. ఏప్రిల్ 16 వరకు పరీక్షలు జరుగనున్నాయి. పరీక్ష కేంద్రాల్లో అన్ని సౌకర్యాల కల్పించాలరు. ఆదిలాబాద్ జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. జిల్లావ్యాప్తంగా మొత్తం 10,888 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకా నుండగా, వీరి కోసం 52 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశారు. మాస్ కాపీయింగ్‌కు తావులేకుండా ప్రతి కేంద్రంలోనూ ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, సీసీ కెమెరాల నిఘాను ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలను కల్పించారు. పరీక్షల నిర్వ హణలో ఏవైనా సమస్యలు ఎదురైతే తక్షణమే ఫిర్యాదు చేసేం దుకు ప్రత్యేక హెల్ప్ లైన్ నంబర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు.

## ఏజెన్సీ ప్రాంతంలో దళితుల సమస్యలను పరిష్కరించాలి



## పేదల సొంతింటి కల
# నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శుక్రవారం పట్టణంలోని హమాలివాడలో స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్ తో కలిసి ఆయన పలువురు లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలు, భూమి పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ద్వారా నిరుపేదల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నాణ్యతతో ఇళ్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. అనంతరం కాలనీలో పర్యటించిన ఆయన, పారిశుధ్య పనులను పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ప్రతి గల్లీలో పారిశుధ్యం మెరుగుపడాలని, మురుగు కాలువల నిర్వహణలో అలసత్వం వహించరాదని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో అధికారులు, కౌన్సిలర్లు సమన్వయంతో పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బండారి అనూష, హౌసింగ్ డి.ఈ భగవంత్ రావు, ఏ.ఈ నసీర్, కౌన్సిలర్లు పద్మవర్ రాకేష్, గంట జీవన్, మెస్రం విలాస్, తోకల నరేష్, ఇజ్జగిరి సంజయ్, కాలనీవాసులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో గ్యాస్ సిలిండర్లకు కొరత లేదు



**ఆదిలాబాద్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు అవసరమైన మేరకు గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని రాష్ట్ర పౌరసరఫరాల, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. గ్యాస్ సరఫరా విషయంలో ఎలాంటి కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, తదితర ఉన్నతాధికారులతో కలిసి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా గ్యాస్ సిలిండర్ల సరఫరా పరిస్థితి, రైతులకు సాగునీటి అందుబాటు, ఇతర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గ్యాస్ సిలిండర్ల సరఫరా సజావుగా కొనసాగుతోందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని తగినంత స్టాక్ అందుబాటులో ఉంచామని, సరఫరాలో ఎలాంటి అంతరాయం ఉండదని తెలిపారు. గ్యాస్ సిలిండర్ల లభ్యతపై వ్యాప్తి చెందుతున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని సూచించారు.

**జిల్లాలో గ్యాస్ సిలిండర్ల కొరత లేదు: కలెక్టర్ రాజర్షిషా**
ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ రాజర్షిషా కలెక్టరేట్ విసి హాల్ నుండి నుంచి పాల్గొన్న అనంతరం అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలో రైతుల పంటలకు అవసరమైన సాగునీరు కూడా సమృద్ధిగా అందుబాటులో ఉందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. జిల్లాలో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ల సరఫరా నిరంతరాయంగా కొనసాగుతుందని, వినియోగదారులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. గ్యాస్ రీఫిల్లింగ్ గడువును 15 రోజుల నుండి 20 రోజులకు పెంచడం జరిగిందని, దీనివల్ల ఎటువంటి కొరత ఉండబోదని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో సిలిండర్ల స్టాక్ తగినంతగా అందుబాటులో ఉందని కలెక్టర్



వివరించారు. ప్రజలు అనవసరంగా భయాందోళనతో గ్యాస్ ఏజెన్సీల వద్ద క్యూ కట్టవద్దని కోరారు. గ్యాస్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా పౌర సరఫరాల శాఖ అధికారులు, గ్యాస్ కంపెనీ ప్రతినిధులతో నిరంతరం సమీక్షిస్తున్నట్లు తెలిపారు. గ్యాస్ సిలిండర్ల బుకింగ్ లేదా సరఫరలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే ఫిర్యాదు చేసేందుకు ప్రత్యేక కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నంబర్ 1800-425-1939 కు సంప్రదించి తెలియజేయవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు ఎస్పీ సురేందర్ రావు, ఎస్ఈ ప్రభుకళ్యాణ్, వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, పౌరసరఫరాల అధికారి నందిని, మార్కెటింగ్ అధికారి గజానన్, ఇతర జిల్లా అధికారులు, పాల్గొన్నారు.



## జిల్లాలో వంట గ్యాస్
# కొరత ఏమాత్రం లేదు

**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా**


**ఆదిలాబాద్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో వంట గ్యాస్ కొరత ఏ మాత్రం లేదని, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రాజర్షి షా హెచ్చరించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని విమల్ గ్యాస్ ఏజెన్సీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి సిలిండర్ల స్టాక్ వివరాలు, ఆన్లైన్ బుకింగ్, ఇతర అంశాలపై సమీక్షించి నిర్వాహకులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సిలిండర్ల కొరతపై సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దని, జిల్లాలో మాత్రం ఎలాంటి కొరత లేదని వెల్లడించారు. ఆన్లైన్లో బుక్ చేసుకున్న వెంటనే వినియోగదారులకు సిలెండర్లను అందజేసేలా చర్యలు చేపడుతున్నామన్నారు. బ్లాక్ మార్కెట్ చేస్తే కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఆన్ లైన్ ద్వారా బుక్ చేసుకున్న వారికి డోర్ డెలివరీ సదుపాయం ద్వారా అందించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ ఏజెన్సీ ప్రతినిధులకు ఇవ్వడం జరిగిందన్నారు. ఎలాంటి కొరత లేకుండా పౌరసరఫరా, రెవెన్యూ పోలీస్ శాఖలతో కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందనీ తెలిపారు. ప్రజలకు ఏమాత్రం ఇబ్బంది ఉన్నా 1800-425-1939 టోల్ ఫ్రీ నెంబర్ను సంప్రదించవచ్చని సూచించారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డీఎస్ఓ నందిని, తాహసిల్దార్ శ్రీనివాస్, ఎన్ఫోర్స్‌మెంట్ డి.టి మహేష్, ఏజెన్సీ ప్రతినిధులు, ఇతర అధికారులు, వినియోగదారులు పాల్గొన్నారు.



# గ్యాస్ కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి

**ఆసిఫాబాద్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రంలో ఎల్‌పీజీ గ్యాస్ కొరత లేకుండా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాల యం నుంచి శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, వ్యవసాయ శాఖ కమీషనర్ గోపి, నీటి పారుదల శాఖ కార్యదర్శి ప్రశాంత్ పాటిల్‌తో కలిసి వీసీ ద్వారా జిల్లాల కలెక్టర్‌లు, ఎస్పీలు, అదనపు కలెక్టర్‌లు, పౌర సరఫరాలు, వ్యవసాయ, నీటి పారుదల, మార్కెటింగ్, తూనికలు కొలతల శాఖ అధికారులతో ఎల్‌పీజీ సిలిండర్ల నిలువలు, సాగునీటి ప్రాజెక్టులలో నీటివ నిలువలు, రబీ పంటల సాగు, ధాన్యం కొనుగోలు కార్యచరణ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో గ్యాస్ సిలిండర్ల కొరత లేదని అన్నారు. ఆయిల్ కంపనీలలో ప్రతి రోజు అధికారులు సమీక్షించాలని తెలిపారు. జిల్లా స్థాయిలో ఎల్‌పీజీ డీలర్లతో సమావేశం నిర్వహించి జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేసి ప్రతి రోజు సమీక్షించుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో ఒక్క ఎకరం కూడా ఎండి పోవడానికి వీలులేదని, ప్రాజెక్టులలో సాగునీటికి, తాగునీటికి సరిపడా నీరు నిలువ ఉందని చెప్పారు. ఈ నీటిని సక్రమంగా వినియోగించుకునేలా కార్యచరణ రూపొందించాలన్నారు. యాసంగి పంటల సాగులో భాగంగా వరి, మొక్కజొన్న, కూరగాయల పంటలు సాగు చేస్తున్నారని అన్నారు. తదనగుణంగా విద్యుత్ కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలోని వీసీ హాల్ నుంచి కలెక్టర్ హరిత, అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో లోకేశ్వర్‌రావులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎల్‌పీజీ సిలిండర్లు అవసరానికి సరిపడా నిలువలు ఉన్నాయని అన్నారు. ఎల్‌పీజీ సిలిండర్ల డీలర్లతో సమావేశం నిర్వహించి బుక్కింగ్, నిలువలపై సమీక్షిస్తున్నామని తెలిపారు. కృత్రిమ కొరత సృష్టించే వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించి చర్యలు తీసుకుంటామన్నారు. వరి, మొక్కపజొన్న, ఇతర కూరగాయల పంటలు సాగులో ఉన్నాయని చెప్పారు. ప్రస్తుతం ప్రాజెక్టులలో సాగునీటికి, తాగునీటికి సరపడ నిలువలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఈఈలు గుణవంతరావు, ప్రబాకర్, వ్యవసాయాధికారి వెంకటి, పౌరసరఫరాల అధికారి వసంతలక్ష్మి, మార్కెటింగ్, తూనికలు కొలతల అధికారులుపాల్గొన్నారు.



## ప్రజలకు ఇబ్బందులు లేకుండా
# గ్యాస్ సిలిండర్ల నిల్వలు
### రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

**మంచిర్యాల, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్రంలో ఎల్ పి జి సిలిండర్ల నిల్వలు అందుబాటులో ఉన్నాయని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్ ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాలు, వ్యవసాయ, నీటిపారుదల, సంబంధిత శాఖల అధికారులతో ఎల్ పి జి సిలిండర్ల నిల్వలు, సాగునీటి ప్రాజెక్టులలో నీటి నిల్వలు, రబీ పంటల సాగు, ధాన్యం కొనుగోలు కార్యచరణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో గ్యాస్ సిలిండర్ల కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అధికారులు ఆయిల్ కంపెనీలలో ప్రతిరోజు సమీక్షించాలని తెలిపారు. జిల్లా స్థాయిలో ఎల్ పి.జి డీలర్లతో సమావేశం నిర్వహించి జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేసి ప్రతిరోజు సమీక్షించాలని తెలిపారు. రాష్ట్రంలోని ప్రాజెక్టులలో సాగునీటికి, త్రాగునీటికి సరిపడా నీటి నిల్వలు ఉన్నాయని, సక్రమంగా వినియోగించుకునేలా కార్యచరణ రూపొందించాలని తెలిపారు. రబీ పంటల సాగులో భాగంగా వరి, మొక్కజొన్న, కూరగాయల పంటలు సాగు చేస్తున్నారని, ఈ క్రమంలో రైతులకు ఇబ్బందులు లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో పంట మార్పిడి విధానంలో భాగంగా వాణిజ్య, ప్రత్యామ్నాయ పంటల సాగు, ఆయిల్ ఫామ్ సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని, ఆ దిశగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులకు పంటల సాగుకు అవసరమైన మెలకువలను అందించి పంట దిగుబడి పెంపొందించేలా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఎల్ పి జి సిలిండర్లపై మీడియాలో వచ్చే ప్రతికూల వార్తలపై జిల్లాల కలెక్టర్లు వెంటనే స్పందించాలని తెలిపారు. రబీ సీజన్ ధాన్యం కొనుగోలుపై ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, అవసరమైన గోనె సంచుల నిల్వలు, గోదాముల వివరాలు సమర్పించాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో శాఖల వారీగా చేపట్టే కార్యక్రమాలపై ప్రతిరోజు సమీక్షించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో గ్యాస్ సిలిండర్ల నిల్వలు అవసరానికి సరిపడా అందుబాటులో ఉన్నాయని, సిలిండర్ల డీలర్లతో సమావేశం నిర్వహించి బుకింగ్, నిల్వలపై సమీక్షిస్తున్నామని, కృత్రిమ కొరత సృష్టించే వారిపై చర్యలు తీసుకుంటామని, జిల్లాస్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రబీ సీజన్ లో వరి, మొక్కజొన్న, కూరగాయల పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ప్రాజెక్టులలో సాగునీటికి, రబీ పంటల ధాన్యం కొనుగోలు కొరకు ముందస్తు ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. డిసిపి భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల ఎసిపి ప్రకాష్, నీటిపారుదల శాఖ ఈఈ విష్ణు ప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల సంఘం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



**ఆదిలాబాద్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరం సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల ప్రతినిధులు కలెక్టర్‌ను కలిసి తమ సమస్యలను వివరించారు. ముఖ్యంగా జిల్లా కేంద్రంలో పంచాయతీ కార్యదర్శుల సంఘ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరారు. అలాగే కార్యదర్శులు ఎదుర్కొంటున్న ఇతర పెండింగ్ సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించాలని విన్నవించారు. ఈ అంశాలపై స్పందించిన కలెక్టర్, పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సానుకూలంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామీణాభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర ఎంతో కీలకమని, వారు సమర్థంగా విధులు నిర్వహిస్తూ గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడు సంజీవరావు, ప్రధాన కార్యదర్శి అరుణ్ రెడ్డి, కోశాధికారి అనిల్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు నాగభూషణ్, ఉపాధ్యక్షులు వినోద్, చక్రవర్తి, జాయింట్ సెక్రటరీలు గంగన్న, దేవన్న, రాజేందర్, స్పోర్ట్స్ సెక్రటరీ వినయ్, సభ్యులు దుర్గయ్య, మహేందర్, రాహుల్, సంతోష్, అరుణ్, సునీల్ రెడ్డి పాల్గొన్నారు.



## పదవ తరగతి పరీక్షలకు
# భద్రతా ఏర్పాట్లు పూర్తి

**పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ (144)అమలు**
**పరీక్ష సమయంలో జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ షాపులు మూసివేత**
**ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
జిల్లా వ్యాప్తంగా ఈ నెల 14వ తేదీ నుండి ఏప్రిల్ 16 వరకు జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. జిల్లాలో నిర్వహించబడుతున్న పదవ తరగతి పరీక్షలు ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో గుంపులు గుంపులుగా చేరకుండా ఉండేందుకు జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు చేయనున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్ష సమయంలో పరీక్ష కేంద్రం పరిసరాలలో 200 మీటర్ల దూరం వరకు ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు ముసివేయాలని సూచించడం జరిగిందన్నారు. పరీక్షకు సంభందించి ఎలాంటి అసత్య ప్రచారాలు చేసిన నమ్మరాదని అన్నారు. తప్పుడు ప్రచారాలు చేసే వ్యక్తులపై జిల్లా పోలీసు కేంద్రం నుండి ప్రత్యేక నిఘా ఉంటుందని హెచ్చరించారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరిక



**జైనూర్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
జైనూర్ మండలం డబోలి గ్రామ పంచాయతీ పరిధిలోని గరైన్ గూడ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామ పటేళ్లు, వార్డు సభ్యులు, పలు పార్టీలకు చెందిన ముఖ్య కార్యకర్తలు మరియు మహిళలకు సుగుణక్క కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అలాగే సుగుణక్క నాయకత్వం నచ్చి పార్టీలో చేరుతున్నామని పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు: మెస్రం మక్కు (మాజీ ఎంపీటీసీ , మెస్రం మారుతి (గ్రామ పటేల్), షేక్ ముబారక్, కే. బాపూజీ (వార్డు మెంబర్), విమల బాయి (వార్డు మెంబర్), యాదవ్ రావ్, (వార్డు మెంబర్), ఏ. రాము పటేల్, టి. దేవ్ షా, లింగు, పెందోర్ జ్ఞానేశ్వర్, ధర్ము, శంభు, వసంత్ రావ్, చిన్ను, జంగు, పైకు, మక్కు, పి. భీమ్ రావ్, మెస్రం జంగు, మెస్రం నాగు, రాము, మాణిక్ రావ్, రాజు, కే. రామచందర్, కే. మోతీరాం, కే. భీమ్రావు, సీతారాం, సోనేరావు, లచ్చు, భుజంగరావు, ప్రకాష్, షేక్ తాజ్, కే. రాజు, జి. రాజు, మహేష్, హీరామన్, కే. నాగు, ఎం. తనాజీ, ఎం. సోనేరావు, పి. మోహపత్, జ్ఞానేశ్వర్, అనుసయా బాయి. కార్యక్రమంలో పల్గిన్నవారు..లి మండల అధ్యక్షుడు ముఖిద్,ముబారక్, మెస్రం మక్కు (మాజీ ఎంపీటీసీ), మెస్రం జంగు, సోయం రాంషా, రషీద్ మాజీ ఎంపీటీసీ , మెస్రం మోతీరాం, మెస్రం సీతారామ్, మెస్రాం బోజ్జు పటేల్ మాజీ ఎంపీటీసీ , కోటేష్ తదితరులు ఉన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి : నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
రేపటి నుంచి జరగబోయే పదవ తరగతి పరీక్షల నిర్వహణకు సంబంధించి జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణంలో పరీక్షలు రాసేందుకు అవసరమైన చర్యలు చేపట్టామని వివరించారు. పదవ తరగతి పరీక్షలను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా పూర్తి చేస్తామని వెల్లడించారు. పదవ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులందరికీ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆల్ ది బెస్ట్ చెప్పారు. విద్యార్థులు ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలకు హాజరుకావాలని అన్నారు. విద్యార్థులంతా సమయానికి పరీక్ష కేంద్రాల్లోనికి చేరుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు. శుక్రవారం రాత్రి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జూమ్ కాల్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ పిల్లలతో మాట్లాడుతూ, వారిలో మనోధైర్యం నింపారు. పరీక్షల గురించి ఎటువంటి భయం చెందనవసరంలేదన్నారు. ఆత్మస్థైర్యంతో, ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

**ఆసిఫాబాద్, మార్చి 13 (ప్రభాత సమాచారం)** రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని కలెక్టర్ హరిత అన్నారు. సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సూచనల మేరకు కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ హరిత అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దానాల్లో కెల్లా రక్తదానం చాలా గొప్పదన్నారు. ఎందరినో ప్రాణాలు నిలబెట్టిన వారమవుతామన్నారు. ఉద్యోగులు అధికారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉచిత మెగా వైద్య శిబిరంలో ఎత్తు, బరువు, బీపీ, బీఆర్‌బీఎస్, ఈసీజీ, కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రతీ ఒక్కరు పరీక్షలు చేయించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దాత్తరావు, డీఎంహెచ్‌వో సీతారాం, డీపీవో భిక్షపతిగౌడ్, మెడికవర్ ఆసుపత్రి సిబ్బంది, వైద్యులు పాల్గొన్నారు.





## పలువురు కాంగ్రెస్‌లో చేరిక

**ఆసిఫాబాద్, మార్చి 13 (ప్రభాత సమాచారం)** ఆసిఫాబాద్ మండలం ఈదులవాడ గ్రామ సర్పంచ్ చిలుకూరి కళ్యాణి–సతీష్ దంపతులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారితో పాటు గ్రామానికి చెందిన వార్డు సభ్యులు మిట్ట పద్మ, సత్యనారాయణ, మానస, శ్రవంతి ,నాయకులు సాయి వంశీ, సతయ్య, రమేష్, రాజేందర్, సురేష్, వెంకటేష్, సంతోష్ తదితరులు పార్టీలో చేరారు. ఆసిఫాబాద్‌లోని డీసీసీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇంచార్జి అజ్మీర శ్యాం నాయక్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఇరుకుల మంగ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆత్రం సుగుణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజల పక్షాన చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. పార్టీలో చేరిన నాయకులు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన ఇద్దరు సర్పంచులు



**బెజ్జూర్, మార్చి 13 (ప్రభాత సమాచారం)** బెజ్జూర్ మండలం ఊట్ సారంగపల్లి గ్రామ సర్పంచ్ ఎనుక శ్రీహరి, లంబాడిగూడ సర్పంచ్ ధారావత్ కవిత, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరితో పాటు పలువురు వార్డు సభ్యులు, గ్రామస్తులు కూడా కాంగ్రెస్‌లో చేరారు. గ్రామాల అభివృద్ధి, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని నూతనంగా చేరిన సర్పంచులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## బాసర ట్రిపుల్ ఐటీ
## అక్రమాలపై విచారణ జరపాలి

**కుభీర్, మార్చి 13 (ప్రభాత సమాచారం)** బాసర ట్రిపుల్ ఐటీలో జరుగుతున్న అక్రమాలు వరుస ఘట్టర్లపై ఉన్నత కమిటీతో విచారం జరపాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దిగంబర్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ... ట్రిపుల్ ఐటీలో వరుస విద్యార్థుల ఆత్మహత్యలు, నిధుల దుర్వినియోగం, మిస్ ఏజెన్సీసులపై వస్తున్న ఆరోపణలు తదితర అంశాలపై అంశాలపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్తీక్ రాహుల్ తదితరులున్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా



**కాగజ్‌నగర్, మార్చి 13 (ప్రభాత సమాచారం)** కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జిల్లా ఉపాధి కల్పనా శాఖ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల కెరీర్ గైడెన్స్, ప్లేస్ మెంట్ సెల్ తరపున జాబ్ మేళ నిర్వహించడం జరిగింది. అదే విధంగా జిల్లా ఉపాధి కల్పనా శాఖ వారి ఆధ్వర్యంలో 165 మంది విద్యార్థులకు ఎంప్లాయ్ మెంట్ ఎక్సేంజ్ నందు రిజిస్ట్రేషన్ ప్రక్రియ సైతం పూర్తి చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి, జిల్లా ఉపాధి కల్పనా శాఖ అధికారి బి.కిరణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధి కల్పనా శాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ యువత కొరకు వివిధ కంపెనీల సహకారంతో జాబ్ మేళాలు నిర్వహిస్తు అర్హులైన యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్లేస్ మెంట్ సెల్ సహకారంతో మరిన్ని ఉద్యోగ మేళా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి మాట్లాడుతూ... డిగ్రీ పూర్తి చేసిన ప్రతీ విద్యార్థి ఏదో ఒక రంగంలో స్థిరపడాలనే సంకల్పంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళాశాల కెరీర్ గైడెన్స్, ప్లేస్ మెంట్ సెల్ ఇంచార్జ్ డా.డి.లక్ష్మినరసింహం మాట్లాడుతూ వివిధ కంపెనీలు మరియు జిల్లాలోని నిరుద్యోగ యువతకు మధ్య ప్రభుత్వ డిగ్రీ కళాశాల అనుసంధాన కర్తగా పనిచేస్తు ఉద్యోగావకాశాల కొరకు కెరీర్ గైడెన్స్ మరియు జాబ్ మేళా లాంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.అనంతరం ఉద్యోగాల కొరకు 68 మంది అభ్యర్థులు హాజరు కాగా మెడిప్లస్ కంపెని యాజమాన్యం వారికి ఇంటర్వ్యూలు నిర్వహించి 8 మందిని ఎంపిక చేసుకున్నట్లు మెడిప్లస్ కంపెని ప్రతినిధి రాజు తెలిపారు.

## బీసీ వసతి గృహాలపై ప్రత్యేక అధికారి సమీక్ష

**ఆసిఫాబాద్, మార్చి 13 (ప్రభాత సమాచారం)** జిల్లా బీసీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ప్రత్యేక అధికారి డాక్టర్ ఉదయ్ ప్రకాష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా బీసీ అభివృద్ధి అధికారి ఎం. రమాదేవి సమక్షంలో బీసీ వసతి గృహ సంక్షేమ అధికారులతో సమావేశమై 'ప్రజా పాలన' 99 రోజుల కార్యక్రమం అమలు, ఎస్ఎస్‌సీ విద్యార్థుల 100 శాతం ఫలితాల సాధనపై చర్చించారు. వసతి గృహాల్లో శానిటేషన్ నిర్వహణ, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించడం, ప్రతి రోజు అంశాల వారీగా ఉపాధ్యాయులతో పునశ్చరణ తరగతులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని జనకాపూర్ బీసీ బాలుర వసతి గృహం, ఆసిఫాబాద్ బీసీ బాలుర



కళాశాల వసతి గృహాలను తనిఖీ చేసి 'ప్రజా పాలన' కార్యక్రమం అమలును పరిశీలించారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్ విద్యార్థులతో మాట్లాడి వారి పరీక్షల సిద్ధతపై తెలుసుకున్నారు. ఇంటర్ పరీక్షలు పూర్తి చేసిన విద్యార్థులు ఉన్నత విద్య, డిగ్రీ, సాంకేతిక కోర్సుల్లో చేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారులు, జిల్లా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## కేసీఆర్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి
### ఎమ్మెల్యే కోవ లక్ష్మి - బీఆర్ఎస్‌లో చేరికలు

**ఆసిఫాబాద్, మార్చి 13 (ప్రభాత సమాచారం)** కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని ఎమ్మెల్యే కోవా లక్ష్మి అన్నారు. శుక్రవారం నివాసం వద్ద వాంకిడి మండలం బెండర గ్రామానికి చెందిన పలువురు ఆ పార్టీ మండల అధ్యక్షుడు అజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో గులాబీ కండువా తప్పుకున్నారు. ఈ సందర్భంగా కోవలక్ష్మి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపించారు. రానున్న రోజుల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్,వాంకిడి మాజీ సర్పంచ్ బండే తుకారం,అఖిల గాండ్ల తేలి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు హివ్రే సందీప్, టిఆర్ఎస్వి నాయకుడు రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు

**నిర్మల్, మార్చి 13 (ప్రభాత సమాచారం)** క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు నిర్మల్ అర్బన్ డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ స్కూల్ హకీంపేట్ ఆదేశాలను సారం జిల్లా కలెక్టర్ నిర్మల్, అనుమతితో రాష్ట్రంలో హకీంపేట్ ఆదిలాబాద్ కరీంనగర్ హనుమకొండ నందుగల స్పోర్ట్స్ స్కూల్ యందు నాలుగో తరగతిలో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నిర్మల్ మండల విద్యాధికారి శ్రీ పద్మ ఆన్లైన్ నందు దరఖాస్తు చేసిన వారు ఈ ఎంపికకు నిర్మల్ అర్బన్ పోటీలు సోమవారం రోజున ఎన్టీఆర్ మినీ స్టేడియంలో 10 గంటలకు రిపోర్ట్ చేయగలరని తెలిపారు.

## ఈనెల 16న ప్రజావాణి రద్దు

**నిర్మల్, మార్చి 13 (ప్రభాత సమాచారం)** ఈనెల 16 నా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించి ప్రజావాణి రద్దు చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ అభిలాష అభినం తెలిపారు. రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో అన్ని మండలాల్లో గణన చేపడుతున్న నేపథ్యంలో ఈ ప్రజావాణి రద్దు చేస్తామన్నారు.

**పదవ తరగతి విద్యార్థులకు బెస్ట్ ఆఫ్ లక్...**

నిర్మల్ జిల్లాలో శనివారం నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యార్థులు పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు తెచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ విద్యార్థులను ఆకాంక్షించారు. జిల్లాలో పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని సదుపాయాలు కల్పించడం జరిగింది అన్నారు.

**గ్యాస్ కొత్తపై వదంతులు నమ్మవద్దు...**

నిర్మల్ జిల్లాలో ప్రజలకు అవసరాలకు అనుగుణంగా ఎల్పిజి గ్యాస్ స్టాక్ ఉందని దీనిపై వదంతులు నమ్మవద్దని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో గ్యాస్ సిలిండర్ల కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామని సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తే చర్యలు ఉంటాయన్నారు. ప్రజలు తమ అవసరాలకు మాత్రమే గ్యాస్ సిలిండర్లను వినియోగించుకుని పొదుపు పాటించాలని సూచించారు.



# పది పరీక్షలకు సర్వం సిద్ధం

**పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశం - నేటి నుంచి టెన్త్ పరీక్షలు**

**నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు - పారదర్శకంగా పదవ తరగతి పరీక్షలు - సీసీ కెమెరాల నిఘాలో కేంద్రాలు**

**టెన్త్ స్టూడెంట్స్‌కు గుడ్ న్యూస్ - హాల్ టికెట్ చూపిస్తే ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం**




**ఆదిలాబాద్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
రేపటి నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి వార్షిక పరీక్షలను అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ వీసీ హాల్ నుండి విద్యాశాఖ అధికారులు, పరీక్షా కేంద్రాల ఇంచార్జీలు, ఉపాధ్యాయులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు పరీక్షా కేంద్రానికి నిర్ణీత సమయం కంటే ముందే చేరుకునేలా చూసుకోవాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా తాగునీరు, వెలుతురు, ఫ్యాన్లు, బెంచీల వంటి కనీస వసతులు ఉండాలని అధికారులను ఆదేశించారు. కాపీయింగ్ వంటి అక్రమాలకు తావులేకుండా సిసి కెమెరాల నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, ఎండల తీవ్రత దృష్ట్యా ప్రతి కేంద్రంలో



ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రాథమిక చికిత్స కిట్లు అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను, విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి ఆర్టీసీ బస్సులను అదనంగా నడపాలని హాల్ టికెట్ చూపించిన విద్యార్థులను ఉచితంగా అనుమతించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షల విధుల్లో ఉన్న ఉపాధ్యాయులు ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా గదిలోకి సెల్ ఫోన్లు తీసుకురాకూడదని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, విద్య శాఖ అధికారులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు



## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**నిర్మల్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ దిలావర్పూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనులు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ముజ్గి చిట్యాల అక్కపూర్ గ్రామాల్లో సిసిరోలు, ఐకెపి భవనాలు పాఠశాల ప్రహరీ గోడలు, ఉపాధి హామీ పనులు తదితర పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో డిపిఓ శ్రీనివాస్ ఆయా గ్రామాల సర్పంచ్లు నాయకులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న నేతలు

**నిర్మల్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ పట్టణంలో శుక్రవారం సాయంత్రం మైనార్టీ కాలనీలో ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీహరి రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్ చక్రవర్తి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అర్జుమన్ అలీ తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలకు సౌండ్ సిస్టం విరాళం

**జన్నారం, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని మురిమడుగు ఉన్నత పాఠశాలలో 2026 పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశము ఘనంగా నిర్వహించి, విద్యార్థులు మంచి ఉత్తమ ఫలితాలు సాధించాలని ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు తంగడపల్లి అజయ్ కుమార్ విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో రేణిగుంట కవిత మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజయ్ దంపతులు పాఠశాలకు 25 వేల రూపాయల సౌండ్ సిస్టంను పాఠశాలకు విరాళంగా అందజేయడం జరిగింది .రేణిగుంట ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి వారి సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేస్తూ విద్యార్థులు చక్కగా చదువుకొని క్రమశిక్షణతో మంచి ఫలితాలు సాధించాలి మరియు జీవితంలో ఉత్తమ పౌరులుగా ఎదగాలని వారు విద్యార్థులకు




తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాదగిరి భారతి ఉప సర్పంచ్ జగిశెట్టి రాజశ్రీ పాఠశాల చైర్మన్ పద్మ, కలమడుగు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కట్ట రాజమౌళి, ఉపాధ్యాయులు అనుమల రాజన్న, కందుల తిరుపతి, గుమ్మడి అంకుష్, సురేష్ కుమార్, మహిళా ఉపాధ్యాయులు సాకేరే సుల్తానా, పి. శంకరమ్మ, రత్న గౌరీ,అక్క పెల్లి కూడా ప్రధానోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్ , గాజుల చంద్రశేఖర్ పిఆర్టియు మాజీ మండల అధ్యక్షులు సుధాకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన

**జన్నారం, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని అక్క పెల్లిగూడా ఇంగ్లీష్ మీడియం ప్రైమరీ స్కూల్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం అగ్ని ప్రమాదాల నివారణ మరియు ఇతర అంశాలపై చక్కని అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు కార్యక్రమంలో మండల ఫైర్ అధికారి శ్రీనివాస్ మరియు ఫైర్ సిబ్బంది సతీష్ వినోద్ ప్రశాంత్ కళ్యాణ్ లు పాల్గొన్నారు






## ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి పనులు వేగవంతం చేయాలి

**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా**
**లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయండి**
**అధికారులకు కలెక్టర్ ఆదేశం**
**ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి**
**ప్రభుత్వ పథకాల అమలుపై కలెక్టర్ సమీక్ష**
**గడువులోగా పూర్తి చేయాలని ఆదేశం**

**ఆదిలాబాద్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి పనులను వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి పథకాల అమలుపై శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా లక్ష్యాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ప్రక్రియ వేగవంతం చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. భూభారతి కార్యక్రమం ద్వారా భూ రికార్డుల క్రమబద్ధీకరణ పకడ్బందీగా నిర్వహించాలని, ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. మండల ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు సందర్శించి పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు. ఎంపిడిఓలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఆదిలాబాద్‌లో గ్యాస్ సిలిండర్ కోసం

# ఏజెన్సీల ముందు బారులు తీరిన ప్రజలు

**ఆదిలాబాద్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
వంట గ్యాస్ కొరత ప్రచారం నేపథ్యంలో ఆదిలాబాద్ పట్టణంలోని ఓ గ్యాస్ ఏజెన్సీ ముందు సిలిండర్లు తీసుకపోవడానికి, బుకింగ్ చేసుకోవడానికి వినియోగదారులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. జనం ఒకేసారి రావడంతో క్యూ లైన్‌లో సిలిండర్ల పంపిణీ చేపట్టారు. బుకింగ్ చేసుకున్న వారికి సిలిండర్లు పంపిణీ చేయడంతో పాటు అవసరం ఉన్నవారికి బుక్ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇలాంటి ఇబ్బందులు లేకుండా గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. కాగా, రాష్ట్రంలో గృహ, కమర్షియల్ గ్యాస్ కొరత తీవ్రంగా మారడంతో గ్యాస్ బ్లాక్ దందా కొనసాగుతున్నది. హాస్టల్, మెస్ఏజెన్సీ ఆఫీసుల చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకేరోజు సిలిండర్ కావాలంటే అధిక ధరలు వసూలు చేస్తున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా




**ఆదిలాబాద్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
ఓటర్ల జాబితా రూపకల్పనలో భాగంగా ఈరో-నెట్ పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న ఫారాల అప్‌డేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఓటర్ల నమోదు, ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమాల పురోగతిపై ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లాల ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ విసి హాల్ నుండి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా నివేదిక తెలిజేయజేస్తూ, జిల్లాలోని ఆదిలాబాద్ నియోజకవర్గంలో ఓటర్ల నమోదు ప్రస్తుతం 55 శాతానికి చేరిందని, 30 శాతం కంటే తక్కువ నమోదు ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి మరింత పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగా రేపు (శనివారం) బూత్ స్థాయి అధికారులు, వివిధ



రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని 595 పోలింగ్ కేంద్రాలకు ఇప్పటికే బి.ఎల్.ఓలను నియమించామని, రాజకీయ పార్టీలు తమ ఏజెంట్లను త్వరితగతిన నియమించుకోవాలని ఇప్పటికే సూచించినట్లు వివరించారు. క్షేత్రస్థాయిలో పారదర్శకత కోసం ఒకే రకమైన పోలికలు ఉన్న ఓటర్ల నమోదులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల్లో పెండింగ్‌లో ఉన్న 600 దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఇప్పటికే ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చామని, రాబోయే ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని నివేదించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు పంచాపూల, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# మావల ఎస్‌హెచ్‌ఓగా శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్

**ఆదిలాబాద్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
ఐపీఎస్ శిక్షణలో భాగంగా ఆదిలాబాద్ జిల్లాకు విచ్చేసిన శిక్షణ ఐపీఎస్ రాహుల్ కాంత్ మూడు నెలల పాటు మావుల ఎస్‌హెచ్‌వోగా విధులు నిర్వహించనున్నారు. మావల మండల పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నివారించడం, పోలీసు విధులను చేపట్టడం, ప్రజల ధన, మాన, ప్రాణాలు కాపాడడం లాంటి చర్యలను చేపట్టనున్నారు. ఈ సందర్భంగా మావల సీఐ కర్రె స్వామి పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు.

# 99 రోజుల కార్యక్రమం ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలి



**మంచిర్యాల, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండలం ఇందారం, రామారావు పేట గ్రామపంచాయతీ లో కొనసాగుతున్న కార్యక్రమాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు లతో కలిసి ఆకస్మికంగా సందర్శించి పనుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి దిశగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి శుక్రవారం అన్ని గ్రామపంచాయతీలు ఖచ్చితంగా డ్రైడే నిర్వహించాలని, గ్రామంలో ప్రతిరోజు పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. అంతర్గత రహదారులు, మృగ కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. త్రాగునీటి సరఫరాను పరిశీలించి, మోటార్లకు విద్యుత్ వినియోగాన్ని తగ్గించే విధంగా చర్యలు చేపట్టాలని, ప్రతి రోజు ఉదయం 2 గంటలు, సాయంత్రం 1 గంట అవసరం ఉన్న మేరకే బోర్లను వినియోగించాలని, విద్యుత్ వినియోగాన్ని తగ్గించాలని, ప్రతి నల్లాకు ఆన్-ఆఫ్ బిగించాలని గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి సకాలంలో పనులు పూర్తి చేసేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందారం గ్రామ సర్పంచ్ ఫయాజుద్దీన్, పంచాయతీ కార్యదర్శులు ఎ.సుమన్, డి.రజిత పాల్గొన్నారు.



# అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలి



**బెల్లంపల్లి, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి పట్టణంలో అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించాలని బీఆర్ఎస్ కౌన్సిలర్లు, నాయకులు శుక్రవారం సబ్ కలెక్టర్ మనోజ్ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు. ఇటీవల విడుదల చేసిన జాబితాలో అనర్హులకు ఇళ్లు కేటాయించారని వారు ఆరోపించారు. ప్రభుత్వం పేదల కోసం నిర్మించిన ఇళ్లను నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హులకు కేటాయించాలని డిమాండ్ చేశారు.

# మెడికల్ కాలేజీలో కాంట్రాక్ట్ ఉద్యోగాలు

**బెల్లంపల్లి, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల మరియు జనరల్ ఆసుపత్రిలో కాంట్రాక్ట్ పద్ధతిలో ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, ట్యూటర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలయింది. అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.

# ఇబ్బందులు లేకుండా గ్యాస్ సిలిండర్ల నిల్వలు






## మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు అవసరమైన మేరకు గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని రాష్ట్ర పౌరసరఫరాల, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. గ్యాస్ సరఫరా విషయంలో ఎలాంటి కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తదితర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా గ్యాస్ సిలిండర్ల సరఫరా పరిస్థితి, రైతులకు సాగునీటి అందుబాటు వంటి అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గ్యాస్ సిలిండర్ల సరఫరా సజావుగా కొనసాగుతోందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని తగినంత స్టాక్ అందుబాటులో ఉంచామని, సరఫరాలో ఎలాంటి అంతరాయం ఉండదని తెలిపారు. గ్యాస్ సిలిండర్ల లభ్యతపై వ్యాప్తి చెందుతున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. జిల్లాకలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో గ్యాస్ సిలిండర్ల నిల్వలు అందుబాటులో ఉన్నాయని, సిలిండర్ల డీలర్లతో సమావేశం నిర్వహించి బుకింగ్ నిల్వలపై సమీక్షిస్తున్నామన్నారు. జిల్లా స్థాయి మానిటరింగ్ కమి టీ సమావేశాలు నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ భాస్కర్, సబ్‌కలెక్టర్ మనోజ్, ఏసీపీ ప్రకాస్, విష్ణు ప్రసాద్, సురేఖ పాల్గొన్నారు.

# కరెంటు షాక్‌తో రైతు మృతి

**కుభీర్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
కరెంటు షాక్ తగిలి కుప్టి గ్రామానికి చెందిన రైతు ఉల్చా శ్రీనివాస్ మృతి చెందినట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం సంఘటన ఇలా జరిగింది. మృతుడి పంట చేను వాగు సమీపంలో ఉంది. తన పొలానికి నీటి కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ మోటారు బోర్డుకు చేపలు పట్టేందుకు కరెంటు వైర్‌ను అమర్చినట్లు సమాచారం. అయితే ఆ వైర్ బండరాయికి తగిలిపోవడంతో దాన్ని తొలగించే ప్రయత్నంలో శ్రీనివాస్‌కు విద్యుత్ షాక్ తగిలింది. దీంతో ఆయన వాగులో పడిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య నవనీత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు. పంటచేనుకు వెళ్లిన శ్రీనివాస్ కరెంటు షాక్‌తో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. మృతుడికి ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు.






## ఉస్తాద్ భగత్ సింగ్ సరికొత్త రికార్డు

'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా మరో రికార్డు సృష్టించనుంది. ఇటీవల హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన 'డాల్బీ సినిమా' స్క్రీన్‌లో ప్రదర్శించబోతున్న మొట్టమొదటి తెలుగు సినిమాగా 'ఉస్తాద్ భగత్ సింగ్' రికార్డులకెక్కనుంది. అల్లు ఫ్యామిలీ ఆధ్వర్యంలో 'అల్లు సినిమాస్' అంటూ ఒక మల్టీప్లెక్స్ ప్రారంభిస్తున్న సంగతి తెలిసిందే. ఈ మల్టీప్లెక్స్‌లోనే డాల్బీ సినిమా స్క్రీన్ ఏర్పాటు చేశారు. ఇక ఈ థియేటర్‌ను రేవంత్ రెడ్డి ప్రారంభించగా, ప్రత్యేకంగా ఫిలిం మీడియాను ఆహ్వానించి అల్లు అరవింద్ మరో కార్యక్రమాన్ని నిర్వహించి, వారందరికీ థియేటర్‌ను చూపించారు.ఇక 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాను హరీష్ శంకర్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. వాస్తవానికి కాస్త ఆలస్యంగా రిలీజ్ అవ్వాల్సిన ఈ సినిమాను, ఉగాది సందర్భంగా మార్చి 19వ తేదీన రిలీజ్ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇక ఈ సినిమాలో శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటించగా.. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించారు, తమన్ నేపథ్య సంగీతం అందిస్తున్నారు. ఆనంద్ సాయి ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరించిన ఈ సినిమా మీద భారీ అంచనాలు ఉన్నాయి.

# చరణ్ డబుల్ ట్రీట్!



'మెగా పవర్ స్టార్' రామ్ చరణ్, 'లెక్కల మాస్టర్' సుకుమార్ కాంబినేషన్‌లో సినిమా అంటే అంచనాలు ఏ రేంజ్‌లో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. 'రంగస్థలం' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత వీరిద్దరూ మళ్ళీ జతకడుతుండటంతో.. 'RC17' ప్రాజెక్ట్‌పై అంచనాలు భారీగా ఉన్నాయి. అది కూడా 'పుష్ప 2' వంటి బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ తర్వాత సుకుమార్ నుంచి వస్తున్న సినిమా కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. అయితే తాజాగా ఈ సినిమా ప్రకటన గురించి ఒక ఆసక్తికరమైన వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.మార్చి 27న రామ్ చరణ్ పుట్టినరోజు. ఆ రోజు 'ఆర్సీ17' నుంచి అదిరిపోయే అప్డేట్ రానుందని తెలుస్తోంది. షూటింగ్ వివరాలతో పాటు కాన్సెప్ట్ పోస్టర్ బయటికొచ్చే ఛాన్స్ ఉంది. ఇదే నిజమైతే సోషల్ మీడియా షేక్ అవ్వడం ఖాయం. ఇప్పటికే ఈ సినిమా కథ లాక్ అయిందని, స్క్రిప్ట్ వర్క్ కూడా పూర్తయిందని టాక్. ఇక మరోవైపు ప్రస్తుతం రామ్ చరణ్ 'పెద్ది' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ చిత్రం ఏప్రిల్ 30న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చరణ్ బర్త్ డే నాడు సాలిడ్ ట్రీట్ ఇవ్వడానికి రెడీ అవుతున్నాడు దర్శకుడు బుచ్చిబాబు.పెద్ది నుంచి ఇప్పటికే రిలీజ్ అయిన గ్లింప్స్, పాటలు అదిరిపోయాయి. రామ్ చరణ్ బర్త్ డే గిఫ్ట్‌గా టీజర్ రిలీజ్ చేసి.. ప్రమోషన్స్ మొదలు పెట్టనున్నట్టుగా సమాచారం. దీంతో మెగా అభిమానులు మార్చి 27 కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ఆర్సీ17, పెద్ది అప్‌డేట్స్ ఉండడంతో మార్చి 27న మెగా భిమానులకు పండగేనని చెప్పాలి. మరి పెద్ది, ఆర్సీ 17 నుంచి వచ్చే అప్డేట్స్ సోషల్ మీడియాలో ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తాయో చూడాలి.





## అర్జున్ దాస్ కి బ్రేకప్ అయ్యిందా?

తన గంభీరమైన గొంతు తోనే తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న యువ నటుడే అర్జున్ దాస్. తమిళ్ సహ తెలుగులో కూడా తనకి మంచి ఆదరణ ఉంది. అయితే ఇటీవల ఓజి సినిమాలో సాలిడ్ రోల్ దక్కించుకున్న తను ఇప్పుడు తమిళ్ లో బిజీగా ఉన్నాడు.ఈ నేపథ్యంలో అర్జున్ దాస్ చేసిన ఓ లవ్ బ్రేకప్ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. నువ్ ఎవరినైనా అమితంగా ప్రేమిస్తే వాళ్ళు నిన్ను వదిలేస్తారు. అసలు ఎలా ఒకరు మూవ్ ఆన్ అవుతారు అంటూ తన ఇన్స్టాగ్రామ్ లో స్టోరీ పెట్టడం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అయితే నిజంగానే అర్జున్ దాస్ కి బ్రేకప్ అయ్యిందా లేక ఏదన్నా సినిమా ప్రమోషన్ కోసం ఇలా చేస్తున్నారా అంటూ మరికొన్ని కామెంట్స్ వినిపిస్తున్నాయి. సో దీనిపై డైరెక్ట్ అర్జున్ దాస్ నుంచే ఓ క్లారిటీ రావాల్సి ఉంది.

## రూట్ మార్చిన జాతిరత్నం..

'జాతిరత్నాలు' సినిమాలో తన అమాయకత్వంతో 'చిట్టి'గా అందరి మనసులు దోచుకున్న హైదరాబాదీ భామ ఫరియా అబ్దుల్లా ఇప్పుడు రూట్ మార్చింది. ఆరడుగుల పొడవుతో, చూడచక్కని రూపంతో అలరించిన ఈ సుందరి, ఇప్పుడు గ్లామర్ డోస్ పెంచి సోషల్ మీడియాలో సెగలు పుట్టిస్తోంది. పద్ధతిగా కనిపించే చిట్టి సడెన్‌గా గ్లామర్ గేర్ మార్చడంతో నెటిజన్ల ఫ్యూజులు ఎగిరిపోతున్నాయి. టాలెంట్ పుష్కలంగా ఉన్నా సరైన బ్రేక్ కోసం చూస్తున్న ఈ ముద్దుగుమ్మ చేస్తున్న తాజా ఫోటోషూట్స్ ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. వివరాల్లోకి వెళితే ..జాతిరత్నాలు సినిమాతో ఓవర్‌నైట్ స్టార్ అయిపోయిన ఫరియా అబ్దుల్లా, ఆ తర్వాత వరుసగా అవకాశాలు అందుకుంటున్నప్పటికీ ఆశించిన స్థాయిలో సక్సెస్ మాత్రం దక్కడం లేదు. అందుకే కాబోలు, ఈ పొడుగుకాళ్ల సుందరి ఇప్పుడు తనలోని మరో కోణాన్ని ఆవిష్కరిస్తోంది. నిన్న మొన్నటి వరకు హోమ్లీగా కనిపించిన ఫరియా, ఇప్పుడు గ్లామరస్ ఫోటోషూట్లతో కుర్రాళ్ల మతులు పోగొడుతోంది. సోషల్ మీడియాను షేక్ చేస్తున్న ఆమె లేటెస్ట్ షాట్ డ్రెస్ ఫోటోలు చూస్తుంటే, ఇండస్ట్రీ వర్గాలకు సైతం మైండ్ బ్లాక్ అవుతోంది. హీరోయిన్‌గా నటించిన రావణాసుర, ఆ ఒక్కటీ అడక్కు వంటి సినిమాలు నిరాశపరచడంతో, ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు గ్లామర్ బాట పట్టి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటోంది.ఇటీవల వచ్చిన మత్తు వదలరా 2 సినిమాలో ఫరియా నటనకు మంచి మార్కులే పడ్డాయి. ఇక గత ఏడాది వచ్చిన గుర్రం పాపి రెడ్డి సినిమా హిట్ టాక్ తెచ్చుకున్నా, ఆమె కెరీర్ గ్రాఫ్‌ను అమాంతం పెంచేసే స్థాయిలో మాత్రం ఆ ప్రభావం కనిపించడం లేదు. అందుకే ఇప్పుడు తనలోని గ్లామర్ యాంగిల్‌ను బయటకు తీసి పెద్ద హీరోల కంట పడాలని చూస్తోంది. చిన్న హీరోలతో సినిమాలు చేస్తున్నా, స్టార్ హీరోల సరసన ఒక్క ఛాన్స్ దక్కితే ఫరియా రేంజ్ మారిపోవడం ఖాయం. ఆ బ్రేక్ కోసమే ఎదురుచూస్తూ సోషల్ మీడియా వేదికగా తన అందచందాలను ఆరబోస్తూ దర్శక నిర్మాతల దృష్టిని ఆకర్షించే పనిలో పడింది మన హైదరాబాదీ చిట్టి.





# విద్యారంగ బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ - కేజీబీవీలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**ప్రభుత్వ బడిలో పెరిగిన విద్యార్థుల సంఖ్య - ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలి**

**ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికతో సామాజిక సమస్యల పరిష్కారం**

**మంచిర్యాల, మార్చి 13 (ప్రభాత సమాచారం)** విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ లో, నస్పూర్ మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను ఆకస్మికంగా సందర్శించి భోజనశాల, వంటశాల, అత్యవసర సామాగ్రి నిల్వలు, విద్యార్థుల హాజరు పట్టిక, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అనేక చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులు, విద్యుత్, త్రాగునీరు, విద్యార్థిని విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందిస్తుందని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య ఈ సంవత్సరం 3 శాతం పెంపొందిందని, మరింత పెంపొందించేలా ఉపాధ్యాయులకు కృషి చేయాలని తెలిపారు. ఉపాధ్యాయులు విధుల పట్ల సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలు తీరును మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్ తో కలిసి పరిశీలించారు. కార్యక్రమం అమలుపై గ్రామపంచాయతీ సర్పంచ్ లు, మున్సిపల్ కార్పొరేషన్/మున్సిపాలిటీ మేయర్/చైర్ పర్సన్ లు, డిప్యూటీ మేయర్/ వైస్ చైర్ పర్సన్ లు, కార్పొరేటర్లు/ కౌన్సిలర్లకు శిక్షణ అందించడం



జరిగిందని తెలిపారు. జూన్ 12వ తేదీ వరకు 99 రోజుల పాటు గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయి లలో కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్యం, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్ తదితర అంశాలపై కార్యాచరణ, సమాజ హిత అంశాలపై ప్రణాళికలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. సామాజిక సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, కార్యక్రమంలో భాగంగా 2, 3 వార్డులలో 3, 4 రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రజా ప్రతినిధులు కార్యక్రమాలలో పాల్గొని ప్రజలను భాగస్వామ్యులను చేయాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణలో భాగంగా ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ నిరంతరాయంగా కొనసాగించాలని తెలిపారు. అనంతరం మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని సందర్శించి జిల్లాలో జాతీయ రహదారి విస్తరణ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన భూసేకరణకు సంబంధించి అందిన దరఖాస్తుల పరిష్కారం వివరాలను పరిశీలించారు. అభివృద్ధిలో భాగంగా భారత జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన 63, 163జి రహదారుల ఏర్పాటులో భాగంగా జిల్లాలోని దేవులవాడ, మందమర్రి, తిమ్మాపూర్, కోటపల్లి ప్రాంతాలకు సంబంధించిన దరఖాస్తుల పరిష్కార చర్యలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ విద్యాలయాల అధికారులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ కొరత లేదు



**ఆసిఫాబాద్, మార్చి 13 (ప్రభాత సమాచారం)** జిల్లాలో గృహ అవసరాలకు ఎల్పీజీ గ్యాస్ కొరత లేదని వినియోగదారులు ఎటువంటి భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ కెహరిత అన్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం ఆమె మాట్లాడారు. వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో నిలువలను అందుబాటులో ఉంచినట్లు, ఎల్పీజీ సిలిండర్లు పక్కదారి పటట్టకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సరైన విధంగా సిలిండర్లు ఉపయోగించేటట్లు చూడడానికి ప్రత్యేక మానిటరింగ్ కమిటీ నియమించినట్లు తెలిపారు. ప్రజలు ముందస్తు బుక్కింగ్‌లు అవసరం లేదని వినియోగదారుల అవసరాలకు సరిపడ నిలువలు ఉన్నట్లు తెలిపారు. బుకింగ్‌లు నిలువలపై రోజు వారీ సమీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కృత్రిమ కొరత సృష్టించే వారిపై చర్యలు తీసుకుంటామని, అటువంటివి ఎక్కడైనా సంభవిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలని అన్నానరు. దీని కోసం ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు జిల్లా పౌర సరఫరాల శాఖాధికారి ఆధ్వర్యంలో కొనసాగుతుందన్నారు.



## పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం

**జన్నారం, మార్చి 13 (ప్రభాత సమాచారం)** జన్నారం మండలంలోని స్థానిక వీరాా పొనకల్ పాఠశాల యందు 5 తరగతి విద్యార్థులకు వీడ్కోలు – సమావేశము ఘనంగా నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథిలు గా పొన్కల్ గ్రామ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ మండల విద్యాధికారి విజయకుమార్ పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి విజయకుమారి పాఠశాల అభివృద్ధిని వివరించారు. అలాగే సర్పంచ్ జక్కు సుష్మ పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ శ్రద్ధగా చదవాలి, క్రమశిక్షణను పెంపొందిం చుకోవాలి అని అన్నారు ప్రైమరీ పాఠశాలలో వీడ్కోలు సమావేశం ఎన్నడు లేని విధంగా నిర్వ హించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు పాఠశాల కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్, శేఖర్, దయాకర్, బుచ్చన్న అజోజోద్దీన్, విజయ్ పాల్గోన్నారు..

## మండల సమైక్య ఏపీఎం, సీసీలపై చర్యలు తీసుకోవాలి

**సీఐటియు జిల్లా కార్యదర్శి రాజేందర్**

**సెర్ఫ్ సీఈఓ దివ్య దేవరాజన్‌కు వినతిపత్రం అందజేత**

**ఆసిఫాబాద్, మార్చి 13 (ప్రభాత సమాచారం)** ఆసిఫాబాద్ మండల సమైక్యంలో పనిచేస్తున్న 12 మంది ఉూాలకు సంబంధించిన గ్రేడింగ్ విధానాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయకపోవడంతో, సెర్ఫ్ విభాగం నుండి రావాల్సిన వేతనాలు నిలిచిపోయి వారు కుటుంబాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీఐటియు జిల్లా కార్యదర్శి రాజేందర్ తెలిపారు.ఈ సమస్యను పలుమార్లు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. గ్రేడింగ్ విధానాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయకపోవడంతో వేతనాలు చెల్లింపులో జాప్యం జరుగుతోందని, దీనికి బాధ్యులైన ఆూవీ మరియు జజలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ సెర్ఫ్ సీఈఓ దివ్య దేవరాజన్‌కు వినతిపత్రం అందజేశారు.



# విద్యాభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలి

**ఆసిఫాబాద్, మార్చి 13 (ప్రభాత సమాచారం)** జిల్లాలో విద్యారంగం అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ అన్ని విద్యాసంస్థల యాజమాన్యాలు సమష్టిగా కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి లలిత అన్నారు. శుక్రవారం తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల సంఘం (ట్రాస్మా) ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డీఈఓ లలితను జ్ఞాపిక, శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... జిల్లాలో నాణ్యమైన విద్య అందించేందుకు అన్ని పాఠశాలలు కలిసి పనిచేయాలని సూచించారు. ట్రాస్మా జిల్లా అధ్యక్షుడు దేవాబుషణం



మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థుల కు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తున్నాయని తెలిపారు.

## బెజ్జూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పంద్రం పుష్పలత

**బెజ్జూర్, మార్చి 13 (ప్రభాత సమాచారం)** బెజ్జూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బెజ్జూర్ మండల తాజా మాజీ జెడ్పీటీసీ సభ్యులు పంద్రం పుష్పలత ని నియమించారు.కొమరం భీం జిల్లా డీసీసీ అధ్యక్షులు ఆత్రం సుగుణక్క ఆదేశాలమేరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ప్రకటించారు. బెజ్జూర్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గా నియమతులైన సందర్భంగా ఆమెను సాల్వతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ గణపతి, సర్పంచులు సోయం చిన్నయ్య, శ్రీహరి, అర్షాద్ హుస్సేన్ మాజీ సర్పంచ్ లింగయ్య, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్యకు పరిష్కారం

**ఆసిఫాబాద్, మార్చి 13 (ప్రభాత సమాచారం)** జిల్లా కేంద్రంలోని 11వ వార్డు సందీప్ నగర్‌లో నెలకొన్న తాగునీటి సమస్యకు చివరకు పరిష్కారం లభించింది. కాలనీలో చాలా కాలంగా నిలిచిపోయిన నీటి సరఫరా మళ్లీ ప్రారంభమవడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.సందీప్ నగర్‌లో గత ఏడాది కాలంగా బోర్ మోటార్ దెబ్బతినడంతో కాలనీవాసులకు తాగునీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమస్యను కాలనీవాసులు 11వ వార్డు కౌన్సిలర్ కార్తీక్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కౌన్సిలర్ కార్తీక్ మోటార్‌కు అవసరమైన రిపేర్లు చేయించి నీటి సరఫరాను పునరుద్ధరించారు. దీంతో చాలా కాలంగా ఎదుర్కొంటున్న నీటి సమస్యకు పరిష్కారం లభించడంతో ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## అక్క పెల్లి కూడా ప్రైమరీ స్కూల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

**జన్నారం, మార్చి 13 (ప్రభాత సమాచారం)** జన్నారం మండలంలోని అక్క పెల్లిగూడా ఇంగ్లీష్ మీడియం ప్రైమరీ స్కూల్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారంఅగ్ని ప్రమాదాల నివారణ మరియు ఇతర అంశాలపై చక్కని అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.





### ఏజెన్సీ ప్రాంతంలో దళితుల

# సమస్యలను పరిష్కరించాలి

**ఉట్నూర్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
ఏజెన్సీ ప్రాంతంలో నివాసంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలనీ ఏజెన్సీ షెడ్యూల్డ్ కులాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు అన్నారు. ఈ మేరకు నాయకులు శుక్రవారం హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్ ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి సమస్యలపై వివరించి, వినతి పత్రం అందజేశారు. గతంలో ఏజెన్సీ షెడ్యూల్డ్ కులాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన పోరాటాలు, దీక్షలు గురించి వివరించారు. ఈ సందర్భంగా కమిటీ నాయకులు బిరుదు లా లాజర్, దూట రాజేశ్వర్, అరికెల అశోక్, స్వామి, రాజమణి మాట్లాడుతూ.. ఏజెన్సీలోని దళితులు ఏళ్ల తరబడి నివాసం ఉంటున్నారన్నారు. దళితులు సాగు చేసుకునే అసైన్మెంట్ భూములకు ఎలాంటి హక్కులు లేకపోవడంతో ప్రభుత్వ పరంగా లబ్ది పొందడం లేదన్నారు. ఆ భూములకు గతంలో లాగా పహానీలు అందించి, బ్యాంకు రుణాలు, రైతుబంధు, ఇతర ప్రభుత్వ పథకాలు ఏజెన్సీలోని దళిత రైతులకు వర్తింప చేయ్యాలన్నారు. మహిళా సంఘాల సభ్యులకు అందరికి రూ. 20లక్షలు బ్యాంకు లింకేజి లేకుండా రుణాలు ఇవ్వాలని, ప్రతి దళిత కుటుంబంనికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలని వేడుకున్నారు. సమస్యల పరిష్కారానికి మంత్రి హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో నాయకులు ఉన్నారు.

# కొత్త రైలు నడపాలని కేంద్ర మంత్రికి ఎమ్మెల్యే వినతి



### కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు

**ఆసిఫాబాద్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా నుండి కొత్త రైలు నడపాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు కోరారు. శుక్రవారం న్యూఢిల్లీలోని పార్లమెంటు భవనంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు తో కలిసి కేంద్ర మంత్రి కలిసిన ఆయన చర్లపల్లి నుంచి సిర్పూర్ కాగజ్ నగర్. నాగపూర్ మీదుగా హౌరా వరకు కొత్త రైలు నడపాలని విజ్ఞప్తి చేశారు. దీంతో కాజీపేట, మంచిర్యాల, కాగజ్ నగర్, చంద్రపూర్, బల్లార్షా, నాగపూర్ ప్రాంతాల్లో నివసిస్తున్న బెంగాలీ ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుందని కేంద్ర మంత్రితో పాటు రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్ కలిసి వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అంతకుముందు కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసి హైదరాబాద్– నాగపూర్, బెల్లంపల్లి– గడ్చిరోలి హైవే పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు. అయితే ప్రస్తుతం హైదరాబాద్– నాగపూర్ ఎక్స్ ప్రెస్ వే అలైవ్ మెంట్ పనులు జరుగుతు న్నాయని, ఆ వెంటనే పనులు చేస్తామని చెప్పినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
తెలుగులో తప్పులు లేకుండా రాయగలిగే సామాజిక స్పృహతో స్పందించే ఉత్సహం, అవినీతి, అక్రమాలు వెలికితీసే ధైర్యం, ప్రశ్నించే తత్వం ప్రజా సమస్యలను వెలికితీసే పాత్రికేయ వృత్తిలో రాణించాలనే ఆసక్తి మీలో ఉందా.. ఆ అవకాశాన్ని ప్రభాత సమాచారం దినపత్రిక కల్పిస్తుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలోని మండల కేంద్రాల్లో, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో విలేకరులుగా పనిచేసేందుకు ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
సయ్యద్ కరీం, ఎడిటర్ - ప్రభాత సమాచారం తెలుగు దినపత్రిక
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY





# గోపగాని రవీందర్‌కు ధర్మనిధి రాష్ట్ర స్థాయి పురస్కారం

**జైపూర్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
మండలంలోని ఇందారం ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న గోపగాని రవీందర్‌కు 'డాక్టర్ తిరుమల శ్రీనివాసాచార్య ధర్మనిధి రాష్ట్రస్థాయి పురస్కారం' ను ప్రధానం చేయనున్నట్లు తెలంగాణ సారస్వత పరిషత్ ప్రధాన కార్యదర్శి జె.చెన్నయ్య ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు పాఠాలను బోధిస్తూనే సమాజ చైతన్యం కోసం గత మూడు దశాబ్దాలుగా సాహితీ రంగంలో విశేషమైన కృషి చేస్తున్నందుకు గాను ప్రతిష్టాత్మకంగా అందించే ఈ పురస్కారానికి గాను రవీందర్ ను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. కవిగా, రచయితగా, విమర్శకుడిగా, కథకుడిగా సాహితీ సంస్థల నిర్వాహకుడుగా రవీందర్ కృషి చేస్తూనే ఐదు కవితా సంపుటాలను,మూడు వ్యాస సంకలనాలను ప్రచురించారని ఆయన తెలిపారు. తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి ఇతర సాహితీవేత్తల చేతుల మీదుగా ఈ నెల 17న ఈ పురస్కారాన్ని అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి బి. శ్రీనివాస్ తో పాటుగా సహచర ఉపాధ్యాయులు, జిల్లాలోని పలువురు కవులు రచయితలు గోపగాని రవీందర్‌కు అభినందనలు తెలిపారు.



# పాపం..పసిపిల్లలు అనాధలయ్యారు

**నాలుగు నెలల క్రితం తండ్రి.. ప్రసవ సమయంలో తల్లి మృతి**
**పాలు లేక తల్లడిల్లు తున్న 11రోజుల పసికందు**
**బిత్తర చూపులు చూస్తున్న మూడేళ్ల చిన్నారి**
**పసికందు పాలకోసం రూ.5వేలు అందించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**
**అనాధ పిల్లలను ఆదుకోనేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశం**

**ఉట్నూర్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
విధి వక్రీకరించిశీది.. ఇద్దరు పసి గుడ్డులను అనాధను చేసింది.. తల్లి ఒడి వెచ్చదనం అనుభవించక ముందే తల్లి కన్ను మూసింది.. నాలుగు నెలల క్రితమే భర్తను కోల్పోయిన అభాగ్యురాలు తన కడుపులో పెరుగుతున్న శిశువు తండ్రిని చూడలేక పోతున్నాడనే బాధ తోనే ఆస్పత్రికి ప్రసవానికి వెళ్ళింది.. పురుడు పోసుకొన్న తరువాత తల్లి బిడ్డలు క్షేమంగా ఇంటికి వస్తారని భావించిచిన బంధువులను తీవ్ర విషాదం మిగిలింది.. ప్రసూతి సమయంలోనే మాయదారి రోగం బాలింతను కబలించించింది.. పండంటి మగ బిడ్డను కన్న ఆమె కన్ను మూసింది.. తల్లి, తండ్రి ఇద్దరు కానరాని లోకాలకు వెళ్లిపోవడం తో 11రోజుల పసికందుతో పాటు మూడేళ్ల చిన్నారి అనాధలయ్యారు. ఉట్నూర్ మండలం లక్కారం రాంజీ గోండు నగర్ గ్రామానికి చెందిన ఆత్రం గంగు బాయి కుటుంబ విషాద ఘటన ఇది..ఆత్రం గంగు బాయి భర్త నాలుగు నెలల క్రితం అనారోగ్యం తో చనిపోయాడు. గర్భవతి ఉన్న ఆమె భర్త లెడన్న దుఃఖం లోనే ప్రసవం కోసం రిమ్స్ లో చేరింది..పసిగుడ్డుకు జన్మనిచ్చింది.. బిడ్డను చూడకుండానే పర లోకానికి వెళ్ళిపోయింది.. ఆమెకు మూడేళ్ల బాబు కూడ ఉన్నాడు. ఇద్దరు చిన్నారులు ఆనాధలు కావడం బంధువులకు కన్నీరే మిగిలింది.. ఈ విషాద ఘటన సమాచారం అందుకొన్న ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ శుక్రవారం బాధిత కుటుంబాన్ని కలిసి విచారం వ్యక్తం చేసారు.అనాధ పిల్లలను అక్కున చేర్చుకొన్నారు. 11 రోజుల పసి కందుకు పాల కోసం రూ. 5వేలు ఆర్థిక సహాయం అందించారు. అనాధ పిల్లలను ఆదుకోవడానికి అన్ని చర్యలు తీసుకోవాలని అధి కారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట లక్కారం మాజీ సర్పంచ్ మర్సుకొల తిరుపతి,మర్సుకొల సరస్వతి, గ్రామ పటేల్ సలాం దేవ్ రావు,పటేల్ మర్సుకొల సురేందర్.కాంగ్రెస్ నాయకురాలు మడవి నీలా బాయి, మారుతీ గేడం సుభాష్ సీతారామ్ పాల్గొన్నారు.

